www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 22 ఫిబ్రవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



నాలుగు విడతలుగా డ్వాక్రా రుణమాఫీ

ప్రజాశక్తి-కొత్తపేట

జగనన్న ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు 4 విడతలుగా రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం జగన్ మళ్లీ గెలిపించుకోవాలని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి కోరారు కోరారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమలో ఎంఎల్ఎ మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో రూ.219.60 కోట్ల లబ్ధి 'ఆసరా' ద్వారా అందించామన్నారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు.



బహుమతులు అందజేస్తున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

రసవత్తరం పి.గన్నవరం రాజకీయం

- ఉమ్మడి అభ్యర్థిత్వంలో పి.గన్న'వర' మెవరికో ?
- రేసులో బిజెపి అభ్యర్థిగా మాజీ ఎంఎల్ఎ వేమా
- మారుతున్న రాజకీయ సమీకరణం



విప్పర్తి వేణుగోపాలరావు



గిడ్డి సత్యనారాయణ



మానేపల్లి అయ్యాజీ వేమా



గంటి హరీష్ మాథూర్

ప్రజాశక్తి-మామిడికుదురు

రాష్ట్ర రాజకీయాలను శాసించే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ గడువు దగ్గర పడుతున్న తరుణంలో పి.గన్నవరం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో రోజు రోజుకి సమీకరణాలు వేడెక్కుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబును కాదని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా, జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావును వైసిపి నియమించింది. ఎంఎల్ఎ చిట్టిబాబుతో కలిసి ఇంఛార్జి విప్పర్తి ఇప్పటికే నియోజవర్గం అంతా ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతిపక్ష పార్టీ అయిన టిడిపి పొత్తులో సంఘీభావం కుదరకపోవడంతో ఎవరికి వారే ఎమునా తీరే అన్నట్లు ఉందని ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలలో నిరుత్సాహ విమర్శలు వినిపిస్తున్నాయి.

టిడిపితో కలిసి పని చేస్తానన్న జనసేన అధినేత

టిడిపితో కలిసి పని చేస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరంలో ప్రకటించడం జరిగింది. పొత్తులో భాగంగా పి.గన్నవరం జనసేనకి కేటాయిస్తానన్న అంశంతో పవన్ కళ్యాణ్ గత నెలలో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్లో విధులు నిర్వహిస్తున్న పి.గన్నవరం మండలం ఉడుమూడిలంక వాసి గిడ్డి సత్యనారాయణను ఇన్‌ఛార్జిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జనసేన కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ఇన్‌ఛార్జితో కలసి సేవా కార్యక్రమాలతో పాటు పరిచయ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. మరో పక్క టిడిపి ఇన్‌ఛార్జిగా మాజీ లోక్‌సభ స్పీకర్ దివంగత జిఎంసి బాలయోగి కుమారుడు హరీష్ మాథుర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్, టిడిపి మహిళా అభ్యర్థి కోటాలో పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, మందపాటి కిరణ్ కుమార్, చిన్నం బాల విజయరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, జాలెం సుబ్బారావు, నేదునూరి వీర్రాజు, పెదపూడి శ్రీనివాసరావు, బడుగు బాస్కర్ జోగేష్, మానేపల్లి మాజీ సర్పంచ్ గోగి రమేష్, తదితర ఆశావహులు. టిడిపి అభ్యర్థిత్వం కోసం విడివిడిగా వారి వారి బలప్రదర్శనతో పోటీ పడుతున్నారు. టిడిపి రేసులో అధిక సంఖ్యలో ఆశావహులు పోటీ పడుతుండటంలో మిత్రపక్షాలకు కేటాయించారని అది నాయకులు చర్చించుకుంటున్నారు.

1999 టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి చోటు

1999 టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా 2024 ఎన్నికల్లో బిజెపి పి.గన్నవరం నియోజకవర్గంలో చోటు కోరుతోంది. అప్పటి నగరం మాజీ ఎంఎల్ఎ అయ్యాజీ వేమాను ఢిల్లీ రావాలని కేంద్ర అధిష్టానం కబురుతో పి.గన్నవరం ఉమ్మడి బిజెపి అభ్యర్థిగా మానేపల్లి అయ్యాజీ వేమా వెళ్ళి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే బిజెపి అనుచరులతో నియోజకవర్గమంతా చాపకింద నీరులా ప్రచారం ముమ్మరం చేశారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా పి.గన్నవరం బిజెపికే కేటాయిస్తారని మాజీ ఎంఎల్ఎ వేమా ఆశాభావం వ్యక్తం చేశారు.


1999లో టిడిపి, బిజెపి పొత్తులో 16,242 ఓట్లు మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కుసుమ కృష్ణమూర్తిపై మానేపల్లి అయ్యాజీ వేమా విజయం సాధించారు. మళ్లీ 2004లో బిజెపి, టిడిపితో పొత్తులో భాగంగా రెండవసారి పోటీ చేయడంతో రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో టిడిపి రెబల్ అభ్యర్థి పులపర్తి నారాయణమూర్తి పోటీలో ఉండడంతో వేమా ఓటమి చెందారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాముల రాజేశ్వరి దేవి 36,325 ఓట్లతో ఎంఎల్ఎగా విజయం సాధించగా, బిజెపి అభ్యర్థి వేమాకు 27,044 ఓట్లు (రెండవస్థానం), టిడిపి రెబల్ అభ్యర్థి పులపర్తి నారాయణమూర్తికి 22,226 (మూడవస్థానం) ఓట్లు వచ్చాయి.

2024 ఎన్నికల పొత్తులో భాగంగా బిజెపికి కేటాయిస్తారని బిజెపి అభ్యర్థిగా గతంలో చేసిన దీర్ఘకాల సమస్యల పరిష్కారంతో గెలుపు సునాయాశమని అయ్యాజీ వేమా ధీమా వ్యక్తం చేస్తున్నారు. మూడు పార్టీల పొత్తులో పి.గన్నవరం అభ్యర్థిత్వం ఏ పార్టీని వరిస్తుందో నని చర్చానీయాంశంగా మారింది.

ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటుకు మూలమైన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, రతత్వంతో రూపొందించే దిశగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చి ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియలోని పురోగతిని వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన క్లెయిమ్స్ అభ్యంతరాలపై తీసుకున్న చర్యలను వివరించారు పోలింగ్ విధులకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను సేకరించి కంప్యూటీకరణ చేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు వారికి నియమాకపు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల జిల్లా స్థాయి అధికారులు బదిలీలు పూర్తి చేసి బదిలీపై వచ్చిన అధికారులు ఎన్నికల విధులకు హాజరయ్యారన్నారు. రాజకీయ పార్టీలు ప్రతినిధులకు ఎన్నికల నిర్వహణ సంబంధించి ఏ విధమైన సమాచారం అవసరం ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించి పొందాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను ఆయన్ని సందర్భంగా నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున వడ్డీ నాగేశ్వరరావు, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు, వైసిపి తరపున ఎస్‌వి.చంద్రశేఖర్, బహుజన సమాజ్ పార్టీ తరపున కాశీ లక్ష్మీ భవాని, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పి..పవన సూర్య ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



రాజకీయ పార్టీ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

బిఎల్ఒలతో తహశీల్దార్ సమీక్ష

ప్రజాశక్తి - ఆలమూరు

మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం మండల పరిధి అన్ని గ్రామాల బిఎల్ఒలతో తహశీల్దార్ కె.గోపాలకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా వెరిఫికేషన్ వాటిలో తప్పు, ఒప్పులపైనా బిఎల్ఒలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి సంబంధించిఅన్ని విధాలుగా సిద్ధం కావాలని బిఎల్ఒలను ఆదేశించారు.సమస్యలు పునరావతం కాకూడదని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎప్పుడైనా ఎన్నికల నోటిఫికేషన్ రావచ్చని అందరూ సమాయత్తం కావాలని ఆయన అన్నారు. ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అధిక సమయం ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలకు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీలు జానకి రామయ్య, జానకి రాఘవ, మండల సర్వేయర్ సందీప్ కుమార్, బిఎల్ఒలు, తదితరులు పాల్గొన్నారు.



బిఎల్ఒలతో మాట్లాడుతున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం


ప్రజాశకి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో యర్ర పోతవరం ఫీడర్ పరిధిలో గల గ్రామాలకు గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.వై.విజయానంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివల సబ్ స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మల తొలగించుటకు సరఫరా నిలిపివేస్తామన్నారు. యర్రపోతవర, బాలాంతరం, గోపాలరావు పేట, అద్దంపల్లి , వట్రపూడి, విలాస గంగవరం, గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలుగు తుందన్నారు.

ఘనంగా మాతృ భాషా దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పాఠశాలల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. **ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక రవీంద్ర పబ్లిక్ స్కూల్ నందు కళా సాహితీ ఆధ్వర్యం లో భాషా దినోత్సవాన్ని పి.లక్ష్మీ శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు పివిఎన్.మూర్తి, సంస్థ గౌరవ అధ్యక్షుడు విత్తనాల వర ప్రసాద రావు, కెయస్ఎన్.ప్రసాద్, పి.విజయ కుమార్ యలమంచిలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భీమనపల్లి పంచాయతీ భట్టుపాలెం ఎవిఎస్ఎన్ జూనియర్ కళాశాల,అమత ఇంగ్లిష్ మీడియం స్కూల్ లో తెలుగు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగు అధ్యాపకుడు, ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహ మూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ మధుర కపానందం, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నల్లా సరస్వతి దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



భట్టుపాలెంలో సీనియర్ తెలుగు అధ్యాపకులు నరసింహమూర్తికి సన్మానం



సాయం అందజేస్తున్న శెట్టి బలిజ సంఘం

వైద్యం కోసం రూ.50వేల సాయం

ప్రజాశక్తి -మామిడికుదురు


పాశర్లపూడికి చెందిన మామిడిశెట్టి భారతి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఆమెకు రాజోలు తాలూకా శెట్టిబలిజ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.50 వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాస్, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు చెల్లుబోయిన రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పితాని సురేంద్ర, మాజీ సర్పంచ్ మొల్లేటి త్రిమూర్తులు, సత్రం చైర్మన్ వాసంశెట్టి రామకష్ణ, పాటి గోవిందరావు, కాంద్రేగుల పూర్ణ, కాంద్రేగుల నాగబాబు, వాసంశెట్టి సురేంద్ర, కాంద్రేగుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పరిశీలన

పజాశక్తి-ఉప్పలగుప్తం

చల్లపల్లి సచివాలయం-3లో జరుగుతున్న జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను బుధవారం అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవ వర్ధన రెడ్డి పరిశీలించారు. గ్రామంలో 455 ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందించగా ఇప్పటివరకు 235 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు పూర్తయినట్టు ఆర్‌డిఒ తెలిపారు. పట్టాల రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని డిటి సుబ్రహ్మణ్యం, విఆర్ ఒ మహాదశ శ్రీరామ్, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

కార్టూ'నిజం'



పలుచోట్ల 'వాలంటీర్లకు వందనం'



అంబాజీపేటలో వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేస్తున్న పి.గన్నవరం ఎంఎల్ఎ చిట్టిబాబు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వేణుగోపాలరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల వాలంటీర్లకు వందనం కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని వాలంటీర్లను సత్కరించి అవార్డులను ప్రదానం చేశారు.

అంబాజీపేట కరోనా కష్టకాలంలో సైతం వాలంటీర్లు అందించిన సేవలు అమూల్యమైనవని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఎంఎల్ఎ చిట్టిబాబు, జెడ్‌పి ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. అత్యంత సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర, అవార్డులు అందించి వారిని శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చిట్టిబాబు మాట్లాడుతూ మీ సేవలు మరో అయిదేళ్ల కొనసాగేలా సిఎం జగన్‌ని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలిపించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరిస్తున్న వాలంటీర్ల సేవలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అభినందిస్తున్నాయని ఇన్ చార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపిపిలు ఎన్.నాగరాజు,ఎస్.లక్ష్మీ బార్గవి రాము, ఎంపీటిసి సమాఖ్య ప్రశాంత్,,సొసైటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్ లు నాగాబత్తుల శాంతాకుమారి, కోట బేబీరాణి, కె.కోటబాబు, మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, కడలి సుబ్రహ్మణ్యం, మద్దింశెట్టి మల్లిబాబు, యు.నాగబాబు, ఎంపిటిసి లు, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ బి.మమత తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని రాజోలు ఎంఎల్ఎ రాపాక వర ప్రసాద్ అన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. నియోజకవర్గానికి చెందిన 7 గ్రామాల వాలంటీర్లలో ఇద్దరికి సేవా వజ్ర, ఇద్దరికి సేవా రత్న, 119మందికి ఎంఎల్ఎ సేవా మిత్ర అవార్డులు పతకాలు అందించి శాలువాలతో సత్కరించారు. జరగబోయే సార్వత్రికి ఎన్నిక లో వై సి పి విజయానికి కృషి చేసి, మరో అయిదు ఏళ్ల వాలంటీర్ల గా కొన సాగే అవకాశం నిలబెట్టుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో గుబ్బల రోజారమణి, సూరి సెట్టి బాబీ, కటకంశెట్టి ఆదిత్య, గౌస్ మొహిద్దీన్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఒ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో పని చేస్తున్న గ్రామ వాలంటరీలకు ఇంటి పన్ను త్వరగా వసూలు చేసిన నందుకు గాను పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు సమక్షంలో వైసిపి నాయకులు మందపాటి బైరవస్వామి, కాటం సత్తిరాజు చేతుల మీదుగా వాలంటరీలకు బుధవారం ముగ్గురికి బహుమతులు అందజేశారు. వీరిలో మొదటి బహుమతి 12వ వార్డుకు చెందిన పోతాబత్తుల దేవిక, రెండవ బహుమతి 7వ వార్డుకు చెందిన కాగిత వీరబాబు, మూడవ బహుమతి 10వ వార్డుకు చెందిన ఓలేటి పద్మ అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు. **ఉప్పలగుప్తం** .ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకు చేరవేస్తున్న వాలంటీర్లు ఆదర్శనీయులని స్థానిక సర్పంచ్ సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు ప్రశంసించారు.ప్రభుత్వం వాలంటీర్లకు ప్రకటించిన సేవా మిత్ర పురస్కారాలను బుధవారం ఉప్పలగుప్తం సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నవ రాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, వార్డు సభ్యులు చిక్కం వరప్రసాద్, వైసిపి నేత మోటూరి సత్యం కాపు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆడబాల మాధవ, పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రామకృష్ణ వాలంటీర్లను సత్కరించి సేవా పురస్కారాలు అందజేశారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జి.మూలపాలంలో వాలంటీర్లకు బహుమతులు అందజేస్తున్న వైసిపి నాయకులు



మామిడికుదురు లో వాలంటీర్లను సత్కరించిన ఎంఎల్ఎ రాపాక



ఉప్పలగుప్తంలో వాలంటీర్లను సత్కరించిన సర్పంచ్ చిన్నవరాజు, నాయకులు



పాల్గొన్న విద్యార్థులు, తల్లిద్రండులు

శ్రీ చైతన్యలో 'ఫ్యామిలీ ఫెస్ట్'

ప్రజాశక్తి-మండపేట

విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల గౌరవం, నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పట్ల గౌరవంతో మెలిగి క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. ప్రతి నెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్స్ లో భాగంగా ఇప్పటి వరకు హరిత భారత్, బి హెల్తీ బి హ్యాపీ, జయహో భారత్, సేఫ్ ఆన్ రోడ్, జై కిసాన్ జై భారత, ఫ్యామిలీ ఫెస్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డీన్ అరుణ్, సి.ఇంఛార్జి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దగ్ధమైన చర్చి పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు వద్ద దగ్ధమైన చర్చి ప్రాంతాన్ని బుధవారం కొత్తపేట డిఎస్‌పి కెవి. రమణ, రావులపాలెం సిఐ రామ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చర్చి పాస్టర్‌ను వివరాలు. అడిగి తెలుసుకున్నారు దర్యాప్తును వేగవంతం చేసి కేసులో పురోగతి తీసుకురావాలని సిఐని ఆదేశించారు.



గున్నేపల్లి అగ్రహారంలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాము

పైపులైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

గున్నేపల్లి అగ్రహారం లో వాటర్ పైపు లైన్ పనులను ఆ గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.21.70లక్షల జెజిఎం నిధులతో 20 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్, దీనికి అనుసంధానంగా రూ.7లక్షలతో వాటర్ పైపులైను నిర్మాణం జరుగుతుందన్నారు. నిత్యం పర్యవేక్షించి ఈ వాటర్ పైపులైను పనులను పూర్తి చేసి మంచినీరు ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈకార్యక్రమంలో యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు, పెద్దిరెడ్డి శ్రీరామ్ మూర్తి, కుడుపూడి నాగరాజు, పెద్దిరెడ్డి రామకృష్ణ, విత్తనాల ప్రసాదు, పెద్దిరెడ్డి నాగబాబు, పారాబత్తుల నాగభూషణం కొడమంచిలి శీను, కేత చిన్న తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మార్చి నెలలో జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూర శాతం ఉత్తీర్ణులు సాధించాలని విజయ జూనియర్ కళాశాల డైరెక్టర్స్ వి.పద్మరాజు అన్నారు. బుధవారం కళాశాల్లో సీనియర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్స్, పలువురు అధ్యాపకులు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. కళాశాల వ్యవస్థాపకులు విజయలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేద విద్యార్థులు చదువు కోసం కళాశాలను స్థాపించడం జరిగిందని వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో నరసింహమూర్తి, డిఎస్ఎన్.మూర్తి, కె.రవి, కె.రమేష్ బాబు, వి జెవిఆర్.రెడ్డి, సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల పట్టణలో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం పరామర్శించారు. స్థానిక తర్వాణిపేటలోని పడాల సత్యనారాయణ, 2వ వార్డులో ముత్తారెడ్డి శ్రీనివాసు, లొల్ల సత్యనారాయణ, 15 వార్డులో ఉప్పరపల్లి శ్రీనివాస్, 23వ వార్డులో పర్రి అప్పారావుల కుటుంబాల సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరివెంట కౌన్సిలర్ చిట్టూరి సతీష్, గ్రంధి శ్రీనివాసు, పిఠాపురం సత్యనారాయణ, తాడి రామారావు, గనిపే భూషణం ఉన్నారు.



పరామర్శిస్తున్న ఎంఎల్‌సితోట, చైర్‌పర్సన్ రాణి

ప్రమాదకరంగా తాపేశ్వరం-పేకేటిపాకల రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

నిత్యం రద్దీగా ఉండే మండలంలోని తాపేశ్వరం నుంచి పేకేటపాకలు వెళ్లే రోడ్డు ప్రమాదాలకు నిలయ ంగా మారడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు కిలోమీటరు మేర రోడ్డు కుంగి పోయి విడిపో వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమ యంలో గోతులలో పడి ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



కుంగిన తాపేశ్వరం-పేకేటిపాకల రోడ్డు

విద్యకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-అంబాజీపేట

నాడు-నేడు నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన జగనన్న ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించిందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట హైస్కూల్ నందు పిఎం శ్రీ నిధులు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. హైస్కూల్ హెచ్‌ఎం సాయిరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎఎంసి చైర్‌పర్సన్ నాగవరపు నాగరాజు, సొసైటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, కె.కోటబాబు, పులిదిండి సత్యనారాయణ, విద్యా కమిటీ చైర్ పర్సన్, సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు

నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. పట్టణంలోని నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమలాపురం జోన్ లోని మండపేట, రావులపాలెం, అమలాపురం, రాజోలు, యానాం, రామచంద్రపురం,ఈ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ వి.సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో ఎజియం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పోటీలు నిర్వహించారు. అమాలపురం జోన్ ఎటిఎం శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

250 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారులో పోలవరం కాలువ సమీపంలోని పుంతరోడ్డులో 250 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఒడిశాకు చెందిన దామ ఖార తన ముగ్గురు స్నేహితులతో కలిసి దారకొండ నుంచి మహారాష్ట్రకు 12 సంచుల్లో 250 కేజీల గంజాయిని ఒక వాహనంలో తరలిస్తున్నాడు. గండేపల్లి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. దీంతో పోలీసులకు అనుమానం రాకుండా ఒక ట్రాక్టర్లో గంజాయి బస్తాలను వేసి పోలవరం కాలువ సమీపంలోని పుంతరోడ్డుకి తరలించారు. అక్కడ వేరే వాహనంలోకి గంజాయిని లోడు చేస్తుండగా సమాచారం అందుకున్న ఎస్ఐ ఎస్.రామకృష్ణ, సిబ్బందితో దాడి చేసి పట్టుక్కఉన్నారు. ఈ దాడిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీకున్నారు. గంజాయితోపాటు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముగ్గురు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు.దామ ఖారను పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

పేకాట స్థావరాలపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లు గ్రామ శివారులో పేకాడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు దాడి చేసి నిందితులను పట్టుకున్నామని తెలిపారు. వారి నుంచి రూ.6,680 నగదు, పేక ముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

యానాం వార్తలు



గవర్నర్ తమిళసైకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంఎల్ఎ అశోక్

మత్స్యకారుల పరిహారానికి గవర్నర్ ఆమోదం

ప్రజాశక్తి - యానాం

మత్స్యకారులకు ఒఎన్జిసి నుంచి రావాలసిన నష్టపరిహారానికి సంబంధించిన ఫైలుకు బుధవారం లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆమోదం తెలిపారని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొత్తం 5,289 మందికి పరిహారం అందించేందుకు గవర్నర్ ఆమోదించారన్నారు. ఛీఫ్ సెక్రటరీ ఆమోదం పొందిన తర్వాత జిఒ విడుదల చేస్తారన్నారు. అనంతరం ఒఎన్జిసి సంస్థకు పంపిస్తామన్నారు. తరువాత సంస్థ నుంచి సొమ్ము ప్రభుత్వ ఖాతాకు జమ చేసిన వారం పది రోజుల్లోనే మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారన్నారు. మరో 173 మందికి లేబర్ డిపార్ట్మెంట్లో రిజిష్టర్ చేసుకున్నారని తెలిపారు. వారికి రెండవ జాబితాలో వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. పరిహారం అందేలా కృషి చేసిన పుదుచ్చేరి సిఎం రంగసామిని కలిసి కృతజ్ఞతలు తెలిపి దుస్సాలువాతో సత్కరించారు.

రక్షణ పరికరాల కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి - యానాం

మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ ది యానాం ఫంక్షన్ హాల్లో ది మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ భీమవరం వారి ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్ షెడ్యూల్ కులాల కార్మికులకు చెరువుల్లో బయో సెక్యూరిటీ, వ్యక్తిగత పరిశుభ్రతపై శిక్షణ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి పాల్గొని ఆక్వాకల్చర్ పై రైతులకు వివరించారు. అనంతరం వారికి సేఫ్టీ కిట్స్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి డి.గొంతియ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన కార్పొరేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరిలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ను ఆది ద్రావిడ సంక్షేమ, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇలంగోవన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సత్కరించుకున్నారు. అనంతరం ఆది ద్రావిడ సంక్షేమ పథకాలు, ఇతర డెవలప్మెంట్ పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు, పేద కుటుంబాలకు వ్యాపార నిమిత్తం రుణాలు మంజూరు చేయాలని ఆయనను ఎంఎల్ఎ కోరారు.

23న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

అదనపు హై టెన్షన్ వైర్లు మరమ్మతులు కారణంగా ఈనెల 23న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలు వరకు యానాం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ లంక కృష్ణారావు బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

మాజీ పోస్ట్మాస్టర్ మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరంలో సుదీర్ఘ కాలం పాటు పోస్టుమాస్టర్గా పనిచేసిన శంగారకవి హరనాథ్ (79) బుధవారం మతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. హోమియో వైద్యం కూడా చేయడంతో ఆయనను అందరూ డాక్టర్ హరిబాబు పిలిచేవారు ప్రసిద్ధి పొందారు. గ్రామంలోని పలువురు ప్రముఖులు ఆయన మతికి సంతాపం తెలిపారు.



హరిబాబు (ఫైల్)

సిఎస్ఆర్ నిధులతో వసతిగృహాల్లో వసతులు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని ఎస్సి, బిసి సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తూ విద్యను అభ్యసించుచున్న 7,000 మంది విద్యార్థిని, విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు సిఎస్ఆర్ ఫండ్ కింద సమకూర్చిన రూ.10 లక్షలు అంచనా వ్యయంతో విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం సమకూర్చిన 1,020 పరుపులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు వారి అవసరాలు పనులు నిమిత్తం జిల్లా కలెక్టర్ వారి కలిసిన సందర్భంలో సిఎస్ఆర్ నిధుల కింద కోనసీమ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని సూచించడం జరిగిందన్నారు. ఆ మేరకు కంపెనీలు సిఎస్ఆర్ కింద సంక్షేమ వసతి గృహాలకు వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. రిలయన్స్ కంపెనీ వారు ఇంకా 6000 మందికి పరుపులు సమకూర్చాల్సిందిగా సిఎస్ఆర్ ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యం వారికి సూచించారు. ఇప్పటికే రిలయన్స్ సంస్థ 55 సంక్షేమ వసతి గృహాలకు సిఎస్ఆర్ కింద ఇన్వర్టర్లను అందించిందన్నారు. మరో నాలుగు నెలల కాలంలో గెయిల్ సహకారంతో సురక్షిత తాగునీటి కోసం ఆరో ప్లాంట్లు సిఎస్ఆర్ ఫండ్ కింద రానున్నాయని వీటికి వాటర్ కూలర్లు కూడా అమర్చడం జరుగుతుందన్నారు. టీవీలు కొన్ని సంక్షేమ వసతి గహాలకు సమకూర్చడం జరిగిందని, మిగిలిన వాటిని సిఎస్ఆర్ కింద ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యుత్ బిల్లులు బెడదను తొలగించే దిశగా సంక్షేమ వసతి గృహాల పై భాగంలో సౌర విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మీ యొక్క కనీస అవసరాలు తెలపాలని కోరగా నోట్ బుక్స్ ఏర్పాటు చేయాలని స్థానిక మండల పరిధిలోని వడ్డిగూడెం సంక్షేమ వసతి గృహానికి విద్యార్థిని, విద్యా ర్థుల రాకపోకల నిమిత్తం మరొక బస్సును కేటాయిం చాలని, వాషింగ్ మిషన్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సి ఎస్ ఆర్ కింద కుక్కర్లు, గ్రైండర్లు, మిక్సీలు సంక్షేమ వసతి గృహాలకు అందించాలన్నారు

దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఒఎన్జిసి వారి సహకారంతో మిక్సీలు, కుక్కర్లు, గ్రైండర్లు సరఫరా చేస్తామని నోట్ బుక్స్ ప్రింటర్స్ సౌజన్యంతో అందిస్తామన్నారు ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు కొరకు ప్రభుత్వ పరంగా నిధులు వెచ్చిస్తామని వడ్డి గూడెం సంక్షేమ వసతి గృహానికి మరొక ఆర్టిసి బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. సిఎస్ఆర్ కింద వాషింగ్ మిషన్లను, వాటర్ కూలర్లను ఏర్పాటు చేస్తామన్నారు. రీడింగ్ ప్యాడ్లు ఏర్పాటుకు భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన పరుపులలో 514 పరుపులను సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు, 506 పరుపులను వెనుకబడిన తరగతుల వసతి గృహాలకు అందించామన్నారు. రిలయన్స్ రిలయన్స్ సిఎస్ఆర్ హెడ్ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల విద్యార్థుల శ్రేయస్సు పైనే ఉంటుందని, ఆ దిశగా పలు కనీస వసతుల కల్పనకు ఎంతగానో పాటుపడుతు న్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు బిసి వెల్ఫేర్ అధికారి వై.సాంబమూర్తి, వసతి గృహ సంక్షేమ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులకు పరుపులు అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి



తానేల్లంక గురుకుల పాఠశాల్లో పరీక్ష అట్టల పంపిణీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చునని రాష్ట్ర పెట్టుబడులు మరియు మౌలిక వసతుల శాఖ ముఖ్య కార్యదర్శి తాళ్ళ సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. మండలంలోని తానేల్లంక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో బుధవారం సరస్వతి ముత్యాలు చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పాటశాల కు అవసరమగు ప్రింటర్ మరియు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిలకు పరీక్ష అట్టలను సమకూర్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టి ఎస్ ఎన్ మూర్తి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు ట్రస్ట్ సభ్యులు తాళ్ళ సాంబ మూర్తి, వాసంశెట్టి నాని, పెట్టా జగన్, కోన చంద్ర శేఖర్, బళ్ల కమల్ తేజ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

ఉప్పలగుప్తం టెన్త్ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్.యానాం జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాలలో బుధవారం పరీక్ష సామగ్రి అందజేశారు.ఎస్. యానం రవ్వ ప్లాంట్ యాజమాన్యమైన వేదాంత కెయిర్న్ సంస్థ సహకారంతో మిత్ర హెూలీ స్టిక్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఎంపిటిసి సభ్యుడు పెట్టా అప్పారావు,వైసిపి నాయకులు జోగి రాజా, హెచ్ఎం,బి. అప్పారావు, ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ బీర బాలరాజు అందజేశారు.



ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందిస్తున్న ఎంపిటిసి సభ్యుడు అప్పారావు

86 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని శంకరాయిగుడెం, క్రాపపాలెంలో జగనన్న కాలనీలో 86 మంది పేదలకు ప్రభుత్వం నుంచి మంజురైన ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, నియోజకవర్గ ఇన్ఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. మంచి పనులు చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని వారు కోరారు. స్థానిక సర్పంచ్ బి.కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు చెల్లు శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న పి.గన్నవరం ఎంఎల్ఎ చిట్టిబాబు, ఇన్ఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలో ఎంపీగా తాను చేసిన అభివృద్ధిని చూసి నచ్చితే ఆశీర్వదించి ఎంఎల్ఎగా గెలిపించాలని ఎంపీ మార్గాని భరత్రామ్ ప్రజలను అభ్యర్థించారు. బుధవారం నగరంలోని 22వ వార్డులో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. మహిళలు హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన వద్ద ఏకరువు పెట్టారు. నాళం భీమరాజు వీధిలో గణపతి ఆలయం బయట భక్తుల కోసం, పూజలు చేసుకునేందుకు వీలుగా షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, అజ్జరపు వాసు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విమాన వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో తిరుమల తరహాలో విమాన వేంకటేశ్వరస్వామి. విగ్రహాన్ని. బుధవారం ప్రతిష్ఠించారు సుమారు రూ.15 లక్షల వ్యయంతో ఊబలంకకు చెందిన మేడపాటి. శ్రీనివాసరెడ్డి కుమారుడు సిద్ధార్థరెడ్డి, అన్విత దంపతులు ఈ విగ్రహాన్ని తయారు చేయించారు.కార్యక్రమంలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, మేడపాటి సత్యనారాయణ రెడ్డి, ఆలయ చైర్మన్ రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ అయినవిల్లి విగ్నేశ్వర ఆలయ ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు , దాత దంపతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

పాత్రికేయునిపై దాడి చేసిన వారిపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి- రాజోలు

అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం తాటిపాకలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలుచేపట్టాలన్నారు.

మీడియాపై దాడులకు ఖండన

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎపిలో మీడియా పై జరుగుతున్న దాడులను అంబాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడులకు ప్పాలడుతున్న దుండగులను అరెస్ట్ చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి అదుర్తి నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెడ్ బుక్ డే

ప్రజాశక్తి - కాకినాడ


సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో రెడ్ బుక్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా విప్లవ సారధి లెనిన్ జీవితం - కృషి అనే పుస్తకంపై అధ్యయనం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఎం నాయకులు సిహెచ్.అజయ్కుమార్, సిహెచ్.రమణి, కె.వీరబాబు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, పి.రామకృష్ణ, పలివెల వీరబాబు, జుత్తుక శ్రీనివాస్, టి.రాజా, వి.చంద్రరావు, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ కవలల దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల గురువారం అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని నిర్వహించనున్నారు.

మండపేట మండలంలోని ఏడిద గ్రామంలోని అంబేద్కర్ నగరానికి చెందిన అందుకూరి సత్తిబాబు, అనసూయ దంపతులకు 2015లో ఇద్దరు మగ పిల్లలు జన్మించారు. వీరికి ఆకర్షర్, ఆదర్శ్లర్ అని పేర్లు పెట్టారు. అయితే చిన్నారుల చిన్నతనంలో వీరిలో ఒకరు ఏడిస్తే మరొకరు కూడా ఏడిచేవారని ఎవరిని బుజ్జగించాలో తెలియక కొంత గందర గోళం పరిస్థితి నెలకొం దన్నారు. ఒకరు ఏడుపు ఆపితే ఇంకొకరు వెంట నే ఆపేసేవారిని అలనా టి జ్ఞాపకాన్ని స్మృతికి తెచ్చు కున్నారు అనసూయ. ప్రస్తుతం వీరు ఒకరిని విడిచి మరొకరు ఉండలేరని అలా ఉండాల్సి వస్తే బెంగ పెట్టుకుంటున్నారని తల్లి చెబుతుంది.



కవలలు.. ఆకర్షర్, ఆదర్శ్లర్

విద్యా బాల మందిర్ లో ..

కొత్తపేట కవల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట విద్యా బాల మందిర్ లో కవలలు రామోజు జయమణి విమల, రామోజు జయమణి ముద్ర (6వ తరగతి), గ్రంథి ఆదిత్య సత్య సాయిరామ్, గ్రంథి లక్ష్మీ ప్రసన్న (4వ తరగతి), కుడిపూడి శ్రావ్య, కుడిపూడి శైలు (నర్సరీ) కవలలను కరస్పాండెంట్ ఆర్.అనురాధ, ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



కొత్తపేట బాలమందిర్లో కవలలతో ఉపాధ్యాయులు

బాలికలు చదువులో రాణించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ఇంటర్ స్థాయిలో బాలికలు చదువే లక్ష్యంగా చేసుకుని అడుగులు వేయాలని ఎస్ఐ వి.మౌనిక, ప్రముఖ వైద్యులు డాక్టర్ పసల సత్యానందమ్ సూచించారు. స్థానిక సాయి ఐశ్వర్య మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం కళాశాల డైరెక్టర్ కరణం శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఇంటర్ విద్యా ర్థులు ఎటువంటి ప్రలోభాలకు తావు లేకుండా, ముఖ్యంగా సెల్ఫోన్లకు దూరం గా ఉంటూ చదువే లక్ష్యంగా జీవితంలో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది ఇంటర్లో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థినిలకు సర్టిఫికెట్లు, షీల్డ్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సేపైనా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం తాడిపర్రులో సర్పంచ్ కె.నరేంద్రబాబు అధ్యక్షతన సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన 113 పనులకు గాను, రూ.26 లక్షల 7 వేల ఖర్చుపై సామాజిక తనిఖీ నిర్వహించారు. దీంతోపాటు 2024-25 సంవత్సరాలకుగాను 150 పనులకు ఖర్చు అంచనా సుమారు రూ.30 లక్షలుగా నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కట్టా వెంకటేశ్వరరావు, కాంతారావు, ఆడిటర్ వి.అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

విజేస్ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక దివాన్ చెరువులోని విజేస్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు ఎం.లక్ష్మీ ప్రసన్నకు ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్ను ప్రదానం చేసింది. ఆమెచ ఫార్మాస్యూటిక్స్ విభాగంలో రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించే ఔషధాన్ని గెస్ట్రోరేటేంటివ్ పోటింగ్ ఓరల్ ఇన్సటు జెల్ను అభివృద్ధి చేసే అంశంపై పరిశోధన చేశారు. 12 సంవత్సరాలుగా విజెఎస్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నారు. ఆమె పేరు మీద మూడు పేటెంట్లు కూడా ఉన్నాయి. కళాశాల మేనేజ్మెంట్ సహకారంతో డాక్టరేట్ సాధించగలిగానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర, కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్వివి.జగన్మోహన్ రెడ్డి, కళాశాల చైర్పర్సన్ ఎన్.శకుంతల పాల్గొన్నారు.